ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 9 ఆగస్టు 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## విద్యుత్ షాక్‌తో గోర్ల మృతి



బుగ్గారం ఆగస్టు 08(ప్రజాజ్యోతి ): విద్యుత్ షాక్‌కు గురై రెండు గోర్లు మృతి చెందిన ఘటన బుగ్గారం గ్రామంలో శుక్రవారం చోటుచేస ుకుం ది . గ్రామం నుంచి గోపులాపూర్ వెళ్లే మార్గంలోని టవర్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లిన రెండు గోర్లు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. అవి బుగ్గారం గ్రామానికి చెందిన పరమాల లచ్చన్నకు చెందినవిగా గుర్తించారు. ఘటనపై విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనను పరిశీలించి, తనకు తగిన



# పోలీస్ సైరన్ వినబడక..

# చాలా రోజులైంది... ?



- హుజురా "బాధ" పట్టించుకునేది ఎవరు... ?
- రాత్రి వేళలో చేలరేగుతున్న అల్లరి మూకలు
- రోడ్లపైనే బర్త్ డే పార్టీలు... దావతులు...
- నామమాత్రంగా నైట్ పెట్రోలింగ్
- ఓవైపు దొంగతనాలు... మరోవైపు గొడవలు...

హుజురాబాద్, జూలై 10 ప్రజా జ్యోతి :

శాంతి భద్రతల పరిరక్షణ మా ధ్యేయం... అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతాం... రాత్రి వేళల్లో గస్తీ చేస్తూ బందోబస్తు నిర్వహిస్తాం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే పోలీస్ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదో.. మేం ఏం నష్టపోతున్నాం... నెల తిరిగే వరకు మా వేతనాలు వస్తున్నాయి... అని అలసత్వం వహిస్తున్నారో తెలియదు గాని ప్రజల భద్రతను గాలికి వదిలేసారు... ఓవైపు దొంగతనాలు... మరోవైపు గంజాయి సేవించి యువకుల గొడవలు... రాత్రి వేళల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నేరాలకు పాల్పడుతున్న పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. రాత్రి 10 దాటితే పోలీస్ స్టేషన్ గేట్లను సైతం మూసివేస్తున్నారని ఆరోపణలు సైతం లేకపోలేదు. శాంతిభద్రతల పరిరక్షణ నామమాత్రంగా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.




## వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాల దోపిడీ

### - 24 గంటల్లో కేసు ఛేదించిన కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న కేసును కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు.ఈ ఘటనకు సంబంధించి కిసాన్‌నగర్‌కు



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా...

### - స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో మోహన్స్‌రావుకు కాంస్యం

సుల్తానాబాద్, ఆగస్టు 8: (ప్రజా జ్యోతి ) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సులానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహ న్స్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ



# 55 మంది సామర్థ్యం ఉన్న బస్సులో 150 మంది తరలింపు

-మహిళల భద్రతతో చెలగాటం ఆడొద్దు -

- అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి

- ఆవునూర్‌లో బస్సును అడ్డుకున్న అఖిలపక్ష నాయకులు




**ముస్తాబాద్, ఆగస్టు 8:( ప్రజా జ్యోతి):** మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఒకే బస్సులో తరలించడాన్ని నిరసిస్తూ ఆవునూర్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు బస్సును అడ్డుకుని హెచ్చరించారు. ఆవునూర్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అప్పిరియాల్ పార్క్‌లో పనిచేసే మహిళలను ముస్తాబాద్, నామాపూర్, గూడెం, ఆవునూర్, తుర్కపల్లి గ్రామాల నుంచి బస్సులో తరలిస్తున్నారని తెలిపారు. బస్సులో 55 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించే సామర్థ్యం ఉండగా సుమారు 150 మందిని ఒకే బస్సులో తరలించడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా అధిక సంఖ్యలో మహిళలను ఒకే బస్సులో తరలించడం వారి ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని బస్సు యాజమాన్యాన్ని హెచ్చరించారు. మహిళల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణి కులను తరలిస్తే మరోసారి అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి, దాసరి విశ్వనాథ్, కుమ్మరి అంజయ్య, కనమెని శ్రీనివాస్ రెడ్డి, బోయిని రవి, పిట్ల రాజు, నక్కదాసరి దేవరాజు, నక్కల సుధాకర్ రెడ్డి, నక్కల మస్కట్ మల్లారెడ్డి, పిట్ల చంద్రయ్య, నరేష్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా...

- స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో మోహన్స్‌రావుకు కాంస్యం



సుల్తానాబాద్, ఆగస్టు 8: (ప్రజా జ్యోతి ) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహన్స్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-6 బాలుర స్టాండింగ్ లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి మోహన్స్‌రావు పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన మోహన్స్‌రావును పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, సాధనతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోహన్స్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మోహన్స్‌రావుకు శిక్షణ అందించిన కోచ్ సత్యనారాయణను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థి విజయానికి కృషి చేసిన కోచ్ సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీ లు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# ఆటో కార్మికుడికి కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద పరిహారం పంపిణీ



**ఎల్లారెడ్డిపేట జూలై 8( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనమేని రాజు ఆటో ప్రమాదంలో మరణించగా శనివారం రోజు వారి కుటుంబానికి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆటో డ్రైవర్లకు కట్టిన ప్రమాద బీమా పరిహారాన్ని నేడు బిఆర్ఎస్ కార్యకర్తలు ఆటో కార్మిక గౌరవాధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వరస కృష్ణారి బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి రాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**,కరీంనగర్ టౌన్, ఆగస్టు 8( ప్రజాజ్యోతి )** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను కరీంనగర్ జ్యోతినగర్‌లోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజు వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా జ్యోతినగర్‌లోని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్ రావు,మాజీ కార్పొరేటర్ గందె మాధవి, ఎస్ఆర్ పాఠశాలల డీజీఎం సచిన్,ప్రిన్సిపాల్ నాగప్రణవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )** హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. పోతరాజుల వేషధారణ, శివశక్తుల నృత్యాలు, డప్పుచప్పుళ్లు, తెలంగాణ జానపద పాటలు, నృత్యాలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసి, డప్పుచప్పుళ్ల నడుమ అమ్మవారికి సమర్పించారు. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి . సురేందర్ రెడ్డి, హాజరై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. ఈ సందర్భంగా వారు బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను వివరించారు. బోనాల వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సహకారంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.






## ఎగువ మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**– తహసిల్దార్ మారుతి రెడ్డి**



గంభీరావుపేట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):గంభీరావుపేట మండల ప్రజలకు శనివారం తహసిల్దార్ మారుతి రెడ్డి పత్రిక ప్రకటన లోఎగువ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుండి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగు వైపు ఎవరు వెళ్ళకూడదు మరియు వాగు పరిసరాలలో ఎటువంటి పశువులను అవుతలి గట్టుకు మేతకు తీసుకువెళ్లడం గానీ కట్టివేయడం గానీ కూడా చేయకూడదని రైతులకు మరియు మేకలు గొర్రెల కాపర్లు కూడా వాగు వైపు మేతకు వెళ్ళకూడదు అని తహశీల్దార్ తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఇల్లంతకుంట ఆగస్టు 8(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం బి జే పి మండల శాఖ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం రోజు హర్ ఘర్ తిరంగా కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని, దేశభక్తిని మరింతగా పెంపొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆగస్టు 13న ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీకి పార్టీలకు అతీతంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి పినికాసి అనిల్, కార్యదర్శి లోంకోజ్ చంద్రం, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, మామిడి హరీష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతి వేడుకలు



ఇల్లంతకుంట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలోశనివారం రోజు ముదిరాజ్ సంఘ అధ్యక్షులు కీర్తి మల్లయ్య ఆధ్వర్యంలో సామాజిక విప్లవ వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ కుమార్, పసుల బాలరాజు కీర్తి రవి ,కొమ్ముల పరశురాములు, ఎలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా బోనాల సంబరాలు



కరీంనగర్ టౌన్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి ) స్థానిక భగత్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్‌లో ఆషాఢ మాస బోనాల సంబరాలు అంబరాన్ని తాకేలా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలతో హోరెత్తించారు. పోతరాజుల వేషధారణ, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు చప్పుళ్ల నడుమ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సొగాని మాట్లాడుతూ, తెలంగాణలో ప్రత్యేకంగా జరుపుకునే బోనాల పండుగ మన రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకని, ప్రజలందరూ ఐకమత్యంగా జరుపుకునే జనజాతరని అన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ పాఠశాలలో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆదిదేవతల కరుణాకటాక్షాలతో విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్, ఏవో తుంగాని సంపత్‌తో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాల దోపిడీ

## – 24 గంటల్లో కేసు ఛేదించిన కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు





కరీంనగర్ క్రైం, ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకున్న కేసును కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి కిసాన్‌నగర్‌కు చెందిన మునుగొండ మధుకర్ అలియాస్ మధు (42)ను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న మధ్యాహ్నం సమయంలో నిందితుడు ముఖానికి మాస్క్ ధరించి శివాజీనగర్‌లోని జంగం రాజమ్మ అనే వృద్ధ మహిళ ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమె అరవకుండా అడ్డుకుని మెడలోని బంగారు గొలుసుతో పాటు ఎడమ చెవికి ఉన్న బంగారు చెవికమ్మను బలవంతంగా లాక్కున్నాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె తలను గోడకు కొట్టడంతో గాయాలయ్యాయి. నేరం అనంతరం నిందితుడు దుస్తులు మార్చుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు, దోచుకున్న బంగారు ఆభరణాలను బజాజ్ ఫైనాన్స్‌లో గోల్డ్ లోన్ కింద తాకట్టు పెట్టి, అందుకు సంబంధించిన రూ. 2.25 లక్షలను తన బ్యాంకు ఖాతాలో జమ చేయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ టీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, సాక్షుల సమాచారంతో పాటు బ్యాంకు లావాదేవీలను సమగ్రంగా విశ్లేషించారు. ఈ ఆధారాల ఆధారంగా నిందితుడి కదలికలను గుర్తించి 24 గంటల్లోనే అతడిని అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడు నేరానికి సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు తెలిపారు. నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలి స్టేట్‌మెంట్, సాక్షుల వాంగ్మూలాలు, సీసీటీవీ ఫుటేజీలు, మొబైల్ ఫోన్, బ్యాంకు లావాదేవీల వివరాలు కేసులో కీలక ఆధారాలుగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండే విషయాన్ని ముందుగానే తెలుసుకున్న నిందితుడు పథకం ప్రకారం ఈ నేరానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. కేసును విజయవంతంగా ఛేదించిన కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తిరుమల్ గౌడును, పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

## శ్రీ ప్రగతిలో బోనాల పండుగ అదుర్స్....

రామడుగు, ఆగస్ట్ 8 (ప్రజా జ్యోతి) రామడుగు మండలంలోని శ్రీ ప్రగతి హై స్కూల్ లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నుండి మన పండుగలకు ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని కొనియాడారు . అలాగే బోనాలు అంటే భక్తితో మాత్రమే కాదు సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకురావడంలో కూడా ప్రత్యేకత ఉన్నదని అన్నారు. ఇట్టి ఉత్సవాల్లో విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో ఇంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ మునీందర్, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనస్విని, డైరెక్టర్లు, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డబ్బులు రాష్ట్రానివి.. డబ్బా బీజేపీది

– కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి




కరీంనగర్ టౌన్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి ) కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని బీజేపీ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.యూఐడీఎఫ్ కింద తీసుకున్న రూ.50 కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌కు చెల్లిస్తుందని తెలిపారు. యూసీఎఫ్‌లోని రూ.840 కోట్లలో రూ.630 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా, రుణ రూపంలోనే సమకూరుతున్నాయని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పనుల మిగిలిన రూ.140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.70 కోట్లు చెల్లించినప్పటికీ, కేంద్రం తన వాటా రూ.70 కోట్లు ఇవ్వలేదని ఆరోపించారు.ఈ నిధులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌తో చర్చకు సిద్ధమని నరేందర్‌రెడ్డి సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో కేంద్రం నుంచి నిధుల వరద తెస్తామని ఇచ్చిన హామీ ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో కరీంనగర్ యువత, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రాజెక్టులు కేంద్రం నుంచి తీసుకురావాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్‌లో స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు



కరీంనగర్ టౌన్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): కొత్తపల్లి మండలం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల లీడర్లు, డిప్యూటీ లీడర్లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇ-బ్యాలెట్ విధానంలో ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్ అధికారులు, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించడం విశేషం.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్‌రావు, విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి ఎన్నికల నిర్వహణ, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారి అవగాహనను తెలుసుకున్నారు. ఓటుకు ఉన్న విలువను వివరిస్తూ, విద్యార్థులే భవిష్యత్ బాధ్యతాయుత పౌరులని పేర్కొన్నారు.విద్యార్థుల్లో నాయకత్వ సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, బాధ్యత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే క్యాబినెట్ ఎన్నికల ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు

# రేకుర్తిలోని విజన్ హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు

– విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్



కొత్తపల్లి /ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) : ఈ రోజు కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో బోనాల జాతర సంబరాల పేరిట సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో ప్రత్యేకంగా తెలంగాణలో బోనాల పండుగ జరుపుకుంటారు. అందులో భాగంగా ఈరోజు మన స్కూల్ తరపున పోచమ్మ తల్లికి బోనం సమర్పించుకుని తల్లి కృప వల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో విద్యార్థినీ విద్యార్థులు పోతు రాజుల మరియు అమ్మవారి వేషధారణతో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ విధంగా వేడుకలు ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్ ఇంచార్జ్ ప్రతిభ భారతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బోనాల వేడుకలలో ఆదర్శ విద్యార్థుల సందడి



ధర్మారం, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఇళ్ల నుంచి పసుపు, కుంకుమ,వేపాకులు,బెల్లం, పాలతో తయారు చేసిన అన్నం బోనాలను తీసుకొచ్చారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.విద్యార్థులు సంప్రదాయబద్ధంగా అలంకరించుకొని పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బోనాల పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఆషాఢ మాసంలో వర్షాకాలం ప్రారంభమవుతుందని, ఈ కాలంలో వచ్చే అంటువ్యాధులను నివారించేందుకు పసుపు, కుంకుమ, వేపాకులు, బెల్లం వంటి పదార్థాల వినియోగానికి ఆయుర్వేదపరంగానూ ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులు తెలుసుకునేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన పోతురాజుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల ఉత్సాహం, సంప్రదాయ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు



కరీంనగర్ క్రైం, ఆగస్టు 8, (ప్రజాజ్యోతి): అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసులు కొరడా ఝుళిపించారు. మండలంలోని గోపాల్‌పూర్,గుంటూరుపల్లి గ్రామాలతో పాటు బైపాస్‌లోని జియో పెట్రోల్ బంక్ సమీపంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను శనివారంస్వాధీనం చేసుకుని, ఐదుగురిని పోలీసులు బిఅదుపులోకి తీసుకున్నారు.నిందితులు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలించి కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ట్రాక్టర్లను పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేశామని.అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించబోమని సిఐ హెచ్చరించారు.పదేపదే పట్టుబడే వారిపై రౌడీషీట్,పీడీ యాక్ట్ తదితర కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు,

# గ్రామస్తుల దరి చేరిన కార్పొరేట్ వైద్యం

## – వల్బాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**వీణవంక, ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి )** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో వల్బాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి–కుమార్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్తీ, నకిలీ ఆహార పదార్థాల వినియోగాన్ని నివారిస్తూ ప్రతిరోజూ తగినంత మంచినీరు తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని కోరారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల యువతలో ఊబకాయం పెరుగుతోందని, బరువును నియంత్రించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఆదిత్య ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో బాలవికాస సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆదిత్య, అమృత ఆసుపత్రుల ఆధ్వర్యంలో గతంలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందించినట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగిస్తామని, తమ స్వగ్రామమైన వల్బాపూర్ ప్రజలకు ఆసుపత్రిలో ఉచిత ఓపీ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఉప సర్పంచ్ నామని విజేందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన పెంచుకుని ఇంటిని ఆరోగ్యానికి తొలి కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. బాలవికాస ఆధ్వర్యంలో 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి, కరోబార్ రాజశేఖర్, పాలకవర్గ సభ్యులు, ఆదిత్య ఆసుపత్రి పీఆర్వోలు రఫిక్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్‌రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, అనూష, శృతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**ధర్మారం,ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** ( పపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ధర్మారం మండలం కమ్మర్‌ఖాన్‌పేట తండాలోని అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ బ్లాండిన మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమన్నారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంపొందించే గుణాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. బిడ్డకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు లేదా పానీయాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుతో పాటు తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లిపాలు పట్టించడం ద్వారా తల్లుల్లో కొన్ని గర్భాశయ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గే అవకాశం ఉందని వివరించారు. ప్రతి తల్లి తప్పనిసరిగా తమ బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాగ్య నాయక్, ఉప సర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,హెడ్మాస్టర్ సురేష్, ఆశా వర్కర్ తిరుమల, అంగన్వాడీ టీచర్ స్వాతి తో పాటు పలువురు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో( డ్రై డే )గడ్డి మందు స్ప్రే చేయించిన పాలకవర్గం....



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామ ఉపసర్పంచి పాలకవర్గ సభ్యులు కలిసి డ్రైడే నిర్వహించారు గ్రామ వీధివీధిన గడ్డి మందు స్ప్రే చేయించి బ్లీచింగ్ చెల్లించి ముందస్తు నివారణ మార్గాలు చర్యలు చేపట్టారు గ్రామంలో పాలకవర్గం స్వయాన ముందుకు రావడంతో గ్రామస్తులు వారిని అభినందించారు ఉపసర్పంచ్ దేవేందర్ గోపాల్ ప్రకాష్ నరసవ్వ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జనసేన పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## – జనసేన నేత డాక్టర్ బండారి రాజ్ కుమార్ పిలుపు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )** జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నేత డాక్టర్ బండారి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం నిర్వహించనున్న జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి ప్రతి జనసైనికుడు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ.. జనసేన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ముందుగా బొమ్మకల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కోర్టు చౌరస్తాకు చేరుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని తెలిపారు.తదుపరి మార్కెట్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, స్థానిక వాసర గార్డెన్‌లో జరిగే ఆత్మీయ సమావేశానికి చేరుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో ముఖ్య అతిథులు జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై జనసైనికులకు దిశానిర్దేశం చేస్తారని డాక్టర్ బండారి రాజ్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ కృష్ణ ప్రియా, కందుల రాజిరెడ్డి, కాస రాజు, పెంటల మహేష్, చల్ల శివారెడ్డి, పైసా మోజెష్, చిట్టి ఉదయ్ కుమార్ రెడ్డి, మొగిలిపాలెం రమేష్, పొన్నాల తిరుపతి, వేముల శిరీష, వీర్ల శ్రీనివాసరావు, పాతూరి వేణుగోపాల్ రెడ్డి, మహాదేవుని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





# కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టే పింఛన్లకుదరఖాస్తుచేసుకోండి

## -వేములవాడమండలంకాంగ్రెస్,అధ్యక్షుడు, సోయినేని.కరుణాకర్

**వేములవాడ,ఆగస్టు,8:ప్రజాజ్యోతి.**వేములవాడ మండలం అన్ని గ్రామాలప్రజలు,వికలాంగులు,వితంతువులు,ఒంటరిమహిళలు ,చేనేతకార్మికులు,గీతకార్మికులు,డయాలసిస్,పేషెంట్లు,పేద ప్రజలు ఇబ్బంది పడవద్దని కాంగ్రెస్,ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది.శ్రీనివాస్ ఈనెల 15 న ప్రారంభిస్తున్న చేయూత పెన్షన్ ప థకాలకుఅందరూదం ఖాస్తుచేసుకోవలని కోరుతున్నాను. వేములవాడ మండలంలోఅన్ని గ్రామాలలో మా కాంగ్రెస్ కార్య కర్తలుపేదప్రజలకుమీకుఅ ందు బాటలోఉంటారు .మీకుఏసమా చారంకావాలన్నా, అవసర ంఉన్నమా కార్యకర్తలను కలిసిసహాయం పొందాలని తె లియజేసు ్తన్నాను.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మనకు ఎప్పుడు ఐనా 24 గంటలుప్రజలకుఅందుబాటులో ఉం డి సేవచేస్తున్నారు. పేద ప్రజలకు పెన్షన్లు,రేషన్ కా ర్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరో గ్యసమ స్యల తో బాధపడుతున్న వారికి ఎల్.ఓ.సి,ఇస్తున్నారు. మనం వేము లవాడమండలంలోని కార్యకర్తలు ముందుండి పనిచేయాలని కోరుచున్నాను



## జాన్సన్ గ్లోబల్ స్కూల్ ఉ ఏ.ఎన్.సి. స్కూల్స్‌లో ఘనంగా బోనాల జాతర



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 8( ప్రజాజ్యోతి )** జాన్సన్ గ్లోబల్ స్కూల్ ఉ ఏ.ఎన్.సి. స్కూల్స్‌లో తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.ముందుగ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి గార్లు అమ్మవారికి పూజ చేసి బోనం నైవేద్యంగా పెట్టి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు.ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ శోభను తీసుకువచ్చారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయడం తమ బాధ్యత అని తెలిపారు. బోనాల పండుగ మన సంస్కృతి, భక్తి, సంప్రదాయాల సమ్మేళనానికి ప్రతీక అని పేర్కొన్నారు.వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.ఈ బోనాల జాతర ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి, సంతోషం, సౌభాగ్యం నింపాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# రామయ్యపల్లెలో విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం

**ధర్మారం,ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**ధర్మారం మండలం రామయ్యపల్లె గ్రామంలో విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఈ సమస్యను గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన మంత్రి విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ధర్మారం ఏడి వెంకటరమణారెడ్డిని ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు రామయ్యపల్లె గ్రామంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం,ధర్మారం ఏడి వెంకటరమణారెడ్డి కలిసి ప్రారంభించారు.దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలు,ఓవర్‌లోడ్ ఇబ్బందులు తొలగుతాయని సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా



సర్పంచ్ మూలమంగ మల్లేశం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖిలావనపర్తి విద్యుత్ ఏఈ మహేందర్, ఉపసర్పంచ్ మూతగడ్డ గట్టమ్మ,వార్డు సభ్యులు మూల బాలయ్య,మార్గ గాయత్రి,సత్తయ్య,కొమ్మ మధుకర్,ఉయ్యాల శ్రీనివాస్,లైన్‌మెన్ హైమద్ పాషా పాల్గొన్నారు.

## గంగారం గ్రామ నల్లాల మోటార్లు. చోరీ.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి. వాడే నల్లాల బావి వద్ద గల రూమ్ తాలాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి. రూమ్ లో గల నాలుగు మోటర్లు. కాపర్ వైర్లు దొంగిలించినట్లు సర్పంచ్ రేకుల రఘు జ్యోతి తెలిపారు. దీంతో లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు .గతంలో మూడు మోటార్లు దొంగిలించినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు చర్య తీసుకొని దొంగలను పట్టుకొని చట్టరీత్యా కఠినంగా శిక్షించి ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు.



## ఎల్లారెడ్డిపేట ఎస్సైగా రమేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ....



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల ఎస్సైగా ఎన్ రమేష్ గౌడ్ శనివారం రోజు బాధ్యతలు స్వీకరించాడు గత వారం క్రితం ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి ని రాజన్న సిరిసిల్ల ఎస్పీ రిజర్వేషన్ లో బదిలీ చేశారు .జమ్మికుంట లో పనిచేసిన ఎస్సైరమేష్ గౌడ్ నీ నియమించడంతో మండలంలోని శాంతిభద్రతలను భారత ద్రవ్యాలను నివారించాలని కోరారు

## మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం

### పత్తిపాక జడ్పీహెచ్ఎస్‌లో ఆకస్మిక తనిఖీ..



**ధర్మారం, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):**మండలంలోని పత్తిపాక గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి--హరీష్ అకస్మికంగా తనిఖీ చేశారు.భోజనం తయారీ విధానం,ఆహార నాణ్యత,పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న పరిమాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తే సహించేది లేదని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని వంట సిబ్బందిని హెచ్చరించారు.విద్యార్థుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారాన్ని తగిన పరిమాణంలో అందించాలని స్పష్టం చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తెలుసుకునేందుకు సర్పంచ్ భోజనం రుచి చూసి పరిశీలించారు.ఆహారం రుచిగా,శుభ్రంగా ఉండటంతో పాటు విద్యార్థులందరికీ సరిపడే విధంగా ఉండాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన,విద్యా ప్రమాణాలు,మౌలిక వసతులు,ఇతర సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.విద్యార్థుల సంక్షేమం విషయంలో గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్,వార్డు సభ్యులు మహేష్,నరేష్, అంజయ్య,ఎంఎల్ హెచ్ పి శ్రీలత,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ కు ఫిట్స్... నడుస్తున్న బస్సు రోడ్డు పక్కకు నిలిపివేత ప్రయాణికులు సురక్షితం..




ఎల్లారెడ్డిపేట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి వద్ద కామారెడ్డిబి సిరిసిల్ల ఆర్టిసి బస్సు ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా ఆర్టీసీ బస్సు గొల్ల పెల్లికి రావడంతో డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా బస్సులు పక్కకు నిలిపి వెంటనే బస్సు డ్రైవర్ను 108 అంబులెన్స్ లో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు

## గీతా విద్యాలయం విద్యార్థుల వన భోజనాలు



**చొప్పదండి, ఆగస్టు 8( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం విద్యార్థులను యాజమాన్యం ఆషాడ మాసం సందర్భంగా గుమ్లాపూర్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కి తీసుకువెళ్లి దర్శనం చేయించి వన భోజనాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ వనభోజనాలు అనేది కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా విద్యార్థులు కలిసి ఆనందంగా గడిపే సాంప్రదాయం అని అన్నారు.ఇవి మనలో ఐక్యత, స్నేహభావం ,సహకారం, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందిస్తాయని చెప్పారు. పిల్లలకు ప్రకృతిని దగ్గర చేయడంతో పాటు అందరితో కలిసి మెలిసి ఉండే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ వో సి ద్వారా 75 వేల చెక్కు అందజేత..

### -ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మోకాలి చికిత్స కోసం రూ.75 వేల ఎల్ వో సి అందజేత..



**ముత్తారం ఆగస్టు, 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ డ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ స్కీం ద్వారా ముత్తారం మండల కేంద్రానికి చెందిన చెందిన గుర్రం వరలక్ష్మి కి రూ. 75,000 రూజ మంజూరు.ముత్తారం గ్రామానికి చెందిన గుర్రం వరలక్ష్మి మోకాలి చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కోరగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 75 వేల రూజ మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ వో సి పత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి ప్రత్యేక సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వరలక్ష్మి కుటుంబ సభ్యులు ఎల్ఓసి మంజూరు చేయించిన శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిభందనలను సమీక్షించుకోవాలి

### –జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సంగ నరేష్



**చొప్పదండి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** కొత్త పెన్షన్ నిబంధనలతో పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిబంధనలు పునః సమీక్షించాలని జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సంఘ నరేష్ డిమాండ్ చేశారు. 70 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం అత్యంత అన్యాయమైన నిర్ణయం అన్నారు. సంవత్సరాల వయస్సు దాటిన ఎంతో మంది పేద వృద్ధులు పని చేయలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారిని పెన్షన్కు దూరం చేయడం సంక్షేమ ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధం అన్నారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ఆయన కోరారు. వితంతు మహిళలకు 40 సంవత్సరాల వయోపరిమితి విధించడం కూడా పూర్తిగా అన్యాయమని, భర్తను కోల్పోయిన మహిళ ఏ వయస్సులో ఉన్నా ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని, అందువల్ల వితంతు పెన్షన్కు ఎలాంటి వయోపరిమితి లేకుండా అర్హులైన ప్రతి వితంతు మహిళకు పెన్షన్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన అర్హత నిబంధనలను కూడా పునఃసమీక్షించి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా తక్షణమే సవరణలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# గీర్వాణి విద్యాలయంలో బోనాల పండుగ సంబరాలు



**చొప్పదండి, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో శనివారం బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ముఖ్యమైన పండుగలలో బోనాల పండుగ ఒకటని,ఈ పండుగను ఆషాడ మాసంలో జరుపుకుంటారని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారు, పోతురాజు వేషధారణలతో, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా ఆటపాటలతో అలరించారు.పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ యు ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్'

### – టీఎస్‌సీపీఎస్ ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జినుకల వెంకటేష్..



**ముత్తారం, ఆగస్టు,08 (ప్రజా జ్యోతి)** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌సిపిఎస్‌ఇయు) ఆధ్వర్యంలో ఆగస్టు 23న నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జినుకల వెంకటేష్ పిలుపునిచ్చారు.ముత్తారం మండలం ఖమ్మంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర నాయకులు జినుకల వెంకటేష్,కుల్ల రాజేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఓపీఎస్ పునరుద్ధరణే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరూ ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దూస మల్లయ్య,సునీల్,ప్రవీణ్, సరోత్తం రెడ్డి,పద్మ,ఫిలిప్ ప్రసాద్,నరేష్‌తో పాటు పలువురు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు

# కొడుకు పై తండ్రి గొడ్డలితో దాడి



**కోనరావుపేట, ఆగస్టు.8(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గుడిపేట రాఘవులు, తన కుమారుడు రాజేందర్ పై గోడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజేందర్ రక్తపు మడుగులో అపస్మారాక స్థితిలో ఉండగా హుటాహుటిన సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు గల కారణాలు కుటుంబ కలహాలేనా? లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన..

**- శాస్త్రీయ పద్ధతులతో పత్తి రైతులు సాగు చేయాలి..**



ముత్తారం,ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) మండలంలోని లక్కారం గ్రామంలో శనివారం రోజు ల్యాండ్‌మార్క్ రీజన్ అగ్రి (రా=రా) ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఏ ఆర్ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ రైతులకు పత్తి సాగులో పాటించాల్సిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పత్తి పంటలో అంతర పంటల సాగు, కషాయాల వినియోగం,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి శాస్త్రీయ పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు.4= పద్ధతులను అనుసరించడం ద్వారా ఎరువుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు.పంట సాగు ప్రారంభమైన తొలి 45 రోజుల వరకు అవసరం లేకుండా పురుగుమందులు పిచికారీ చేయకుండా సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ ద్వారా వ్యవసాయంతో పాటు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించవచ్చని తెలిపారు.వ్యవసాయ కూలీల ఆరోగ్యం,భద్రతకు రైతులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పొలం వద్ద లేదా ఇంటి వద్ద పీపీఈ కిట్లు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.కూలీల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులకు వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో లక్కారం గ్రామానికి చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పంట సాగు, భద్రతా చర్యలపై పలు విషయాలను తెలుసుకున్నారు.

# బోనమెత్తిన మన్నెంపల్లి బడి



తిమ్మాపూర్,ఆగస్టు8 ( ప్రజాజ్యోతి ):- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఆషాఢ మాసం బోనాల పండుగ. ఆషాఢ మాసం చివరి శనివారం సందర్భంగా మన్నెంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరయ్యారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి మట్టి కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో సుందరంగా అలంకరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కోలాహలంగా ఊరేగింపు తీశారు. సంప్రదాయ వేషధారణతో పిల్లలు దుస్తులు ధరించి, అమ్మవారి పాటలకు నృత్యం చేస్తూ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి,సాంప్రదాయాలను తెలియ జేసేందుకు పాఠశాలలో బోనాల వేడుకనిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామమో హన్, ఉపసర్పంచ్ బూడిద కిషోర్,ఉపాధ్యాయుల ంతిరుపతి,రాజయ్య, శివ,సత్యనారా యణ,సుజాత,నరసింహస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల కరుడు గట్టిన థార్ గ్యాంగ్ అరెస్ట్

**- ముఠాకు చెందిన ఇద్దరు అరెస్ట్.. మరో ఇద్దరు పరారీ**




కరీంనగర్ క్రైం, ఆగస్టు 8, (ప్రజాజ్యోతి): పలు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తులను కొత్తపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పోలీసుల కళ్లుగప్పి పరారైనట్లు పోలీసులు తెలిపారు. కొత్తపెల్లి సిఐ బిళ్ళ కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని థార్ జిల్లా, తాండా తాలూకాకు చెందిన నలుగురు సభ్యుల దొంగల ముఠా ఇటీవల కరీంనగర్‌కు చేరుకుంది. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకుర్తి, మల్కాపూర్ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహిస్తూ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా రేకుర్తి ఐ హాస్పిటల్ కమాన్ సమీపంలో కొత్తపల్లి పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని విచారించగా, గత ఏడాది సంక్రాంతి సమయంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట ప్రాంతంలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. తిరిగి దొంగతనాలకు పాల్పడేందుకు కరీంనగర్‌కు వచ్చినట్లు నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు పేర్కొన్నారు.నలుగురు సభ్యుల ముఠాలో ఇద్దరు పోలీసుల నుంచి తప్పించుకుని పరారయ్యారని,మిగిలిన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై సాంబమూర్తి, కానిస్టేబుళ్లు శ్రీనాథ్, వెంకటేష్, మహేష్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ, సీఐ అభినందించారు.

## కాశ్మీర్‌గడ్డ రైతు బజార్‌లో కూరగాయల రైతులకు మొదటి ప్రాధాన్యత

**– డిప్యూటీ మేయర్ సునీల్ రావు**

**రూ. 10 కోట్లతో నూతన మార్కెట్ నిర్మాణం..**

**రైతులెవరూ ఆందోళన చెందవద్దు**



కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి ):- కాశ్మీర్‌గడ్డ రైతుబజార్‌లో కూరగాయలు పండించి విక్రయించుకునే రైతులకు మరియు ముఖ్యంగా గతంలో ఇక్కడ వ్యాపారం చేసుకున్న రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. ఈరోజు కాశ్మీర్‌గడ్డ రైతు బజార్ 'సన్నకారు రైతుల సంక్షేమ సంఘం' బాధ్యులు క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ.. రైతుబజార్‌లో రైతుల సంక్షేమం కోసం నూతనంగా నిర్మించిన భవనంలో గదులు/స్టాల్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, కూరగాయలు విక్రయించిన ప్రతి రైతుకు మళ్ళీ అదే విధంగా అవకాశం కల్పిస్తామని, కూరగాయలు పండించే రైతులకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. రైతులందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సన్నకారు రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోనుకటి లచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు కమటం మల్లేశం, ప్రధాన కార్యదర్శి పొరెడ్డి రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మెంగని శ్రీకాంత్, కోశాధికారి సింగిరెడ్డి శ్రీనివాస్, ఆర్గనైజర్లు ఇరుపాటి మారుతి, వరాల రాజు తదితర కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఇప్పపల్లి పాఠశాలలో ఘనంగా బోనాలు



కథలాపూర్, ఆగస్టు 8(ప్రజాజ్యోతి): మండలంలోని ఇప్పపెల్లి ప్రభుత్వ పాఠశాలలో అమ్మవారి బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంభ నవీన్ విద్యార్థులతో కలిసి బోనాల వేడుకలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పాఠశాల ఉపాధ్యాయులు సరిత, హేమలత, వెంకటేష్, మేఘన, పూజ, జమున విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు





**కోరుట్ల, ఆగస్టు 8 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండ ుగను శనివారం అంగం ంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యా య ు ల ు , త ల్లి ద ం డ్ర ు ల ు ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. బోనాల పండుగ ప్రాముఖ్యతతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.బోనాల వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకట నారాయణ, డైరెక్టర్ శ్రీకాంత్, డీన్ రామదాసు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి సాగు విస్తరించొద్దు

**ప్రత్యామ్నాయ పంటలే మేలు.. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**



**జగిత్యాల, ఆగస్టు 8, ప్రజాజ్యోతి**..ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎలినినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలో రైతులు వరి సాగును విస్తరించకుండా తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కోరారు. రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.దీంతో చెరువుల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. జిల్లాలో మొత్తం 1,010 చెరువులు ఉండగా ప్రస్తుతం 268 చెరువులు మాత్రమే నిండినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు జిల్లాలోని మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాల మట్టం సగటున 1.12 మీటర్లు తగ్గిందని, రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భ జలాలు మరింత దిగజారే అవకాశం ఉందన్నారు.తాగునీటికే కందులు, పెసర, మినుములు, ఆముదం, జొన్న, సజ్జలు వంటి తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మొక్కజొన్న సాగు చేపట్టాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాంకేతిక సూచనల కోసం రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# ఎరువుల దందా.. రైతులకు దగా?

- డీఏపీ కావాలంటే 'అదనపు' కొనుగోలు చేయాలట ?
- ప్రభుత్వ ధరలకు తూట్లు, రైతుల నుండి అదనపు వసూళ్లు,?
- తనిఖీలు చేయాలని కోరుతున్న రైతులు,




**ఎండపల్లి, ఆగస్ట్ 8, ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రైతుల అవసరమే వ్యాపారులకు అవకాశంగా మారిందా?ఎరువుల దుకాణాల్లో అక్రమ వసూళ్లకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా ఎరువులు విక్రయిస్తూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని రైతులు వాపోతున్నారు. మండలంలోని రైతులు యూరియా వస్తా బుక్ చేసుకుని షాప్ కి వెళ్ళగా అన్నీ కలుపుకొని సుమారుగా 266 రూపాయలకు ఒక యూరియా బస్తా రైతుకు ఇవ్వాల్సి ఉండగా ,300 ఒక్కో బస్తాకు అదనంగా 24 రూపాయలు వసూలు చేస్తున్నారనీ , రైతులు వాపోతున్నారు, ముఖ్యంగా డీఏపీ కోసం వెళ్లిన రైతులకు మరో ఇతర వ్యవసాయ ఉత్పత్తిని తప్పనిసరిగా అంటగడుతున్నారని ,డీఏపీ కావాలంటే అదనంగా మరో వస్తువు కొనాల్సిందేనంటూ కొందరు వ్యాపారులు షరతులు పెడుతున్నారని ఇటీవల జరిగిన మండల అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఓ సర్పంచ్ బాహాటంగా చెప్పడంతో స్థానికులు సైతం అవక్కవుతున్నారు,పంట పెట్టుబడులతో ఇప్పటికే సతమతమవుతున్న రైతులపై ఈ అదనపు కొనుగోలు భారం మరింత మోపుతోంది. ఎరువుల విక్రయాలపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ఎరువుల దుకాణాలపై నామమాత్రపు తనిఖీలు కాకుండా,ఆకస్మిక తనిఖీలు చేపట్టి.అధిక ధరలు, బలవంతపు విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు,

# ఘనంగా పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

- విద్యార్థుల భవిష్యత్తుకు ఐఐటీ ఫౌండేషన్ కీలకం





**కొడిమ్యాల, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హైస్కూల్ ఆధ్వర్యంలో బృందావనం రిసార్ట్స్‌లో పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.జగిత్యాల అరుణి హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పిల్లల ఆహారంలో పోషకాలు, ప్రోటీన్లు ఉండేలా చూడాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. డిహెచ్‌ఏ ఉన్న ఆహారం తీసుకోవాలని, మొబైల్ అధిక వినియోగం, సీజనల్ వ్యాధులపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించా ు. స్పెక్ట్రోపి సిఈఓ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ విజయానికి బలమైన విద్యా పునాది ఎంతో అవసరమన్నారు. చిన్న వయస్సు నుంచే ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందించడం ద్వారా గణితం, సైన్స్ వంటి ప్రాథమిక సబ్జెక్టులపై లోతైన అవగాహన, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యం పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్తులో జెఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఐఐటి ఫౌండేషన్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఐఐటీ లక్ష్యంగా పెట్టుకునే విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే సరైన మా ర్గదర్శకత్వం, నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమని సూచి ంచారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బొడ్ల సతీష్, ప్రిన్సిపాల్ అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవన్‌రెడ్డి

**ఎండపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి** మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కల్వాల గంగాధర్‌రావు తల్లి కల్వాల సత్యవతి (94) ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి శుక్రవారం గుల్లకోటకు వెళ్లి సత్యవతి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్‌రెడ్డి, గుండాటి జితేందర్‌రెడ్డి, ఎండీ రియాజ్, మహిపాల్‌రెడ్డి, చుక్క శంకర్ రావు, పడిదం నారాయణ, జల్లెల్ల కనకయ్య, పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజు, భూసారపు రమేష్, గోనె మల్లేశం, నవీన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరుట్ల పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా తెలంగాణ బోనాల జాతర



కోరుట్ల, ఆగస్టు 8 ప్రజాజ్యోతి:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల జాతరను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. పోశమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే పరిచయం చేయడం ఎంతో అవసరమని అన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం, అభిమానం పెంపొందుతుందని తెలిపారు.మన పూర్వీకులు పాటించిన ఆచారాలు, సంప్రదాయాలు, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, మన సంస్కృతి పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు.బోనాల జాతర సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకోగా, ఉపాధ్యాయులు కూడా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో భక్తి, సంప్రదాయాల సమ్మేళనంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే ‘హంగామా





కోరుట్ల, ఆగస్టు 8 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని జి.ఎస్. గార్డెన్స్‌లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ‘హంగామా’ పేరుతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల ఉత్సాహం, సందడితో కోలాహలంగాసాగాయి.కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతో పాటు విద్యార్థుల్లోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, పాటలు, వివిధ వినోద కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు ఆత్మీయంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ షాక్‌తో గోర్లు మృతి



బుగ్గారం ఆగస్టు 08(ప్రజాజ్యోతి ): విద్యుత్ షాక్‌కు గురై రెండు గోర్లు మృతి చెందిన ఘటన బుగ్గారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది . గ్రామం నుంచి గోపులాపూర్ వెళ్లే మార్గంలోని టవర్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లిన రెండు గోర్లు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. అవి బుగ్గారం గ్రామానికి చెందిన పరమాల లచ్చన్నకు చెందినవిగా గుర్తించారు. ఘటనపై విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనను పరిశీలించి, తనకు తగిన న్యాయం చేయాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని లచ్చన్న కోరారు.

# గొళ్లాలు కట్ చేసి.. దోచుకెళ్లారు

## - చెప్యాలలో దొంగల హల్‌చల్

కొడిమ్యాల,ఆగస్ట్ 08,(ప్రజాజ్యోతి): ఒకే రోజు రెండు ఇళ్లల్లో చోరీలు జరిగిన ఘటన మండలంలోని చెప్యాల గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బరిగే కొమురయ్య, పల్లె కవిత శుక్రవారం రాత్రి ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇళ్ల తలుపుల గొళ్లాలను కట్ చేసి లోపలికి ప్రవేశించడం జరిగిందని,బరిగే కొమురయ్య ఇంట్లోని బీరువాలో దాచిన తులం బంగారం, 20 తులాల వెండి, రూ.30 వేల నగదు, పల్లె కవిత ఇంట్లో ఐదు తులాల వెండి పట్టగొలుసులు, రూ.8 వేల నగదు అపహరించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ ముబీన్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, ఆగస్ట్ 08 ప్రజాజ్యోతి:ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రప్రభ కోరుట్ల ఆర్‌సీ మొహమ్మద్ ముబీన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుట్ల, జగిత్యాల విజయ్ గ్యాస్ట్రో, న్యూరో హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు మాట్లాడుతూ మొహమ్మద్ ముబీన్ నిరుపేదలకు వైద్య సేవలు, సామాజిక సేవ కార్యక్రమాలు,అందించడంతో పాటు పాత్రికేయుడిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ గ్యాస్ట్రో న్యూరో హాస్పిటల్ డాక్టర్.వి. ప్రదీప్ కుమార్ గ్యాస్ట్రో ఇంట్రాలజిస్ట్, డాక్టర్. ఎం. అమరావతి న్యూరో ఫీజీషియన్, విజయ్ గ్యాస్ట్రో, న్యూరో హాస్పిటల్, జగిత్యాల హాస్పిటల్ యజమానులు వినయ్,శ్యామ్, నవీన్, సుభాష్, కోరుట్ల ఆర్ ఎం పి, పి యం పి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అబ్దుల్లా, అధ్యక్షుడు సంద శ్రీపతి, ప్రధాన కార్యదర్శి కోక్కుల శ్రీనివాస్,కోశాధికారి అశోక్, జిల్లా శ్రీనివాస్,స్వామి,నజీబ్ ఉల్లా,బారి,సలాం,ఆడెపు వెంకటేశ్, ఆడేపూ గంగాధర్, రామ్ మోహన్,సిద్దిక్ అలీ , కోమటి నరేష్,అంజద్ అలీ, సులేమాన్, రమేష్,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాఢ మాసం బోనాల సంబరాలు





కొడిమ్యాల, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని విజ్డమ్,విద్యాభారతి విద్యాసంస్థల్లో ఆషాఢ మాస బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ, గ్రామదేవతలకు సమర్పించే బోనాలను విద్యార్థిని విద్యార్థులు తలపై ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణలో, విద్యార్థులు పోతురాజుల వేషధారణలో నృత్యాలు చేస్తూ నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యామందిర్‌లో ఘనంగా బోనాల వేడుకలు :



భీమారం ఆగస్టు 8 ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని మనెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో శనివారం రోజున బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బోనాలను అలంకరించి ఉత్సాహంగా బోనం తీశారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని, వాటిని గౌరవిస్తూ భావితరాలకు అందించాలని సూచించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐకమత్యం, క్రమశిక్షణ, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దాసరి రేఖ, సుస్మిత, రాజ్యలక్ష్మి, వసంత, సునీత, రాణి, చిలివేరి శంకర్ , పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వీట్లపై 'బెస్ట్ బిఫోర్' తప్పనిసరి: నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

- లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, సామాజికవేత్త బాస ప్రకాష్ డిమాండ్
- జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం



జగిత్యాల టౌన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): స్వీట్ల విక్రయాల్లో వినియోగదారుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్యాక్ చేయని (లూజ్) స్వీట్లపైనా 'బెస్ట్ బిఫోర్' తేదీని తప్పనిసరిగా ప్రదర్శించే నిబంధనలను కఠినంగా అమలు చేయాలని లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, సామాజికవేత్త బాస ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**నిబంధనలు ఉన్నా బేఖాతరు!**

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 2020 సెప్టెంబర్ 25న జారీ చేసిన నిబంధనల ప్రకారం.. స్వీట్ల విక్రయాల్లో 'బెస్ట్ బిఫోర్' తేదీని వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉందన్నారు. అయితే ఈ నిబంధనలు అమల్లోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అనేక స్వీట్ షాపుల్లో ఈ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి**

తాము కొనుగోలు చేసే స్వీట్లు ఎంతకాలం వరకు వినియోగానికి సురక్షితంగా ఉంటాయో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందన్న విషయాన్ని బాస ప్రకాష్ గుర్తుచేశారు. అందువల్ల స్వీట్ షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా 'బెస్ట్ బిఫోర్' తేదీని ప్రదర్శించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వీట్ షాపుల్లో ప్రత్యేక తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**చట్టపరమైన చర్యలు అవసరం**

ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలను ఉల్లంఘించే ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్--2006' ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యం, వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా ఈ ముఖ్యమైన భద్రతా నిబంధనలను దేశవ్యాప్తంగా ఏకరీతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**36 రాష్ట్రాలు, కేంద్రాంత ప్రాంతాల కమిషనర్లకు లేఖలు**

ఈ సున్నితమైన అంశంపై దేశవ్యాప్తంగా ఉన్న 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ కమిషనర్లకు తాను లేఖలు పంపుతున్నట్లు బాస ప్రకాష్ వెల్లడించారు. వినియోగదారుల భద్రతకు సంబంధించిన ఈ నిబంధనలను కచ్చితంగా అమలు

# పోలీస్ సైరన్ వినబడక... చాలా రోజులైంది... ?

- హుజురా "బాధ" పట్టించుకునేది ఎవరు... ?
- రాత్రి వేళలో చెలరేగుతున్న అల్లరి మూకలు
- రోడ్లపైనే బర్త్ డే పార్టీలు... దావతులు...
- నామమాత్రంగా నైట్ పెట్రోలింగ్
- ఓవైపు దొంగతనాలు... మరోవైపు గొడవలు...

**హుజురాబాద్, ఆగస్టు 08, ప్రజా జ్యోతి :**

శాంతి భద్రతల పరిరక్షణ మా ధ్యేయం... అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతాం... రాత్రి వేళల్లో గస్తీ చేస్తూ బందోబస్తు నిర్వహిస్తాం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే పోలీస్ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదో.. మేం ఏం నష్టపోతున్నాం... నెల తిరిగే వరకు మా వేతనాలు వస్తున్నాయి... అని అలసత్వం వహిస్తున్నారో తెలియదు గాని ప్రజల భద్రతను గాలికి వదిలేసారు... ఓవైపు దొంగతనాలు... మరోవైపు గంజాయి సేవించి యువకుల గొడవలు... రాత్రి వేళల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నేరాలకు పాల్పడుతున్న పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. రాత్రి 10 దాటితే పోలీస్ స్టేషన్ గేట్లను సైతం మూసివేస్తున్నారని ఆరోపణలు సైతం లేకపోలేదు. శాంతిభద్రతల పరిరక్షణ నామమాత్రంగా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- చాలన్లపై ఉన్న శ్రద్ధ శాంతి భద్రతలపై లేదు...?**

పగటి వేళల్లో ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించిన, రోడ్ల పైన వాహనాలను నిలిపివేసిన అదేదో పెద్ద నేరం చేసినట్లు ఫైన్లు



విధించే పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ కాయాలనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయారని చర్చలు జోరందుకున్నాయి. పట్టణంలో నేరాలు చేసేవారిని వదిలి అమాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**- దొంగతనాలు షరా మామూలే... !!**

హుజురాబాద్ పోలీసుల పనితీరు గమనించారో... లేక దొంగతనాలు చేసేందుకు సరైన ప్రదేశమని ఎంచుకున్నారో తెలియదు గాని... పట్టణంలో దొంగతనాలు షరా మామూలుగా మారిపోయాయి. గత నెల రోజుల క్రితం ఇంటి బయట నిలిపివేసిన ఓ ఆటోను దుండగులు ఎత్తుకెళ్లారు... కరీంనగర్ పట్టణంలో దొంగతనం చేసి హుజురాబాద్ పట్టణ శివారులో ద్విచక్ర వాహనాలు వదిలి వెళ్లారు... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు జరుగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదు. గత రెండు రోజుల క్రితం పట్టణ శివారులో నిలిపి ఉన్న వాహనాల నుండి సుమారు 50 వేల రూపాయల విలువచేసే డీజిల్ కొంతమంది దుండగులు ఎత్తుకెళ్లినట్టు తెలిసింది. అయినప్పటికీ పోలీసుల చర్యల్లో మాత్రం మార్పు రావడం లేదు.

**- రోడ్లపైనే బర్త్ డే పార్టీలు, దావతులు**

రాత్రి 10 దాటితే హుజురాబాద్ పట్టణ వీధులన్నీ అల్లరి మూకలతో నిండిపోతున్నాయి. రాత్రి వేళల్లో ప్రధాన రహదారుల, పట్టణంలోని పలు వీధుల్లో బర్త్ డే పార్టీలు, దావతులు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారు. గతంలో పోలీసులు వస్తున్నారంటే కిలోమీటర్ల మేర పరిగెత్తే వారు సైతం రోడ్లపై యదేచ్ఛగా దావతులు నిర్వహిస్తున్నారు.

